

పనులకు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ నర్సింహయాదవ్

వరద నీటి కాలువ పనులకు శంకుస్థాపన

ఓల్డుబోయినపల్లి, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): ఓల్డుబోయినపల్లి డివిజన్ ప్రజల కష్టాలు తీర్చేందుకు ఎన్ని నిధులైనా ఖర్చు చేస్తానని కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ అన్నారు. డివిజన్ పరిధిలోని సిండికేట్ బ్యాంక్ కాలనీలో సాయిపద్మజా ఎవెన్యూ వద్ద రూ.28 లక్షలతో వర్షపు నీటి కాలువ నిర్మాణం పనులకు కార్పొరేటర్ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో డీఈ నిఖిల్‌రెడ్డి, అపార్టుమెంట్ వాసులు సుధీర్, సోమేష్, మధుగౌడ్, శంకర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, బద్దం బల్వంత్‌రెడ్డి, వినయ్‌రెడ్డి, శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే గాంధీని కలిసిన వినోద్‌కుమార్

యూత్ కాంగ్రెస్ డివిజన్ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా వినోద్‌కుమార్

హైదర్‌నగర్, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా వెంకటేశ్వర్‌నగర్ పోచమ్మ బస్తీకి చెందిన వినోద్‌కుమార్‌ను నియమించారు. దీంతో వినోద్‌కుమార్ ఆదివారం పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు విద్యాకల్పన, నాయకులు షాలిని, శ్రీను, అంబికా తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రజావాణి

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిల్ కార్యాలయాలతో పాటు కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో నేడు ప్రజావాణి నిర్వహిస్తున్నారు. సోమవారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కాలనీలు, బస్తీల్లో నెలకొన్న సమస్యలను ప్రజలు నేరుగా అధికారులను కలిసి రాతపూర్వకంగా తెలియజేయవచ్చు. సర్కిల్ కార్యాలయాల్లో పరిష్కారం కాని వాటి గురించి జోనల్ కార్యాలయంలో ఫిర్యాదు చేసి పరిష్కారం కోరవచ్చు. ఆయా కార్యాలయాల్లో జరిగే ప్రజావాణిలో డిప్యూటీ కమిషనర్లు, జోనల్ కమిషనర్‌తో పాటు సంబంధిత అధికారులు అందుబాటులో ఉంటారు.



బాలుడికి వీల్‌చైర్ అందజేస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

దివ్యాంగుడికి వీల్‌చైర్ అందజేత

హైదర్‌నగర్, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండలోని పీజేఆర్‌నగర్ బ్లాక్ నంబర్ 79లో నివసించే యాదగిరి కుమారుడు రుద్రతేజ(15) చిన్నతనం నుంచి పోలియోతో బాధపడుతున్నాడు. నడవలేని స్థితిలో ఉన్న బాలుడికి హోప్ హంగర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ వీల్‌చైర్ అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్టు ప్రతినిధులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో నాయకులు సీహెచ్ భాస్కర్, వాలి నాగేశ్వరరావు, మజర్, రవీందర్, మహేష్, బషీర్, సుధాకర్, వెంకట్, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోటా 23, వంకాయ 35, బెండకాయ 40, పచ్చి మిర్చి 35, బజ్జి మిర్చి 40, కాకరకాయ 27, బీరకాయ 41, క్యాబేజీ 15, బీన్స్ 55, క్యారెట్ 40, గోబి పువ్వు 30, దొండకాయ 45, చిక్కుడు కాయ 45, గోరు చిక్కుడు 35, బీట్‌రూట్ 25, క్యాప్సికం 53, ఆలుగడ్డ 23, కీర 15, దోసకాయ 16, సొరకాయ 20, పొట్లకాయ 23, కంద 40, ఉల్లిపొరక 28, ఉల్లిగడ్డ 24, మామిడి కాయ 15-20, అరటికాయ 10-11, చామగడ్డ 23, ముల్లంగి 6-8, చిలగడ దుంప 45, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు 20-24, మునగ కాయలు 6-8, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండు మిర్చి 160, అల్లం 120, వెల్లుల్లి 160, చింతపండు 160, పండు మిర్చి 80, ఉసిరి 80, కరివేపాకు 60, పర్వల్ రూ.60, పల్లికాయ 50, లోబా 23, ఆ కాకర కాయ 60. పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.



సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్

బీసీలంతా ఏకమైనప్పుడే రాజ్యాధికారం

● కార్పొరేటర్ నాగేందర్‌యాదవ్

గచ్చిబౌలి, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): పార్టీలకు అతీతంగా బీసీలంతా ఏకమైనప్పుడే రాజ్యాధికారం సాధించుకోవచ్చని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ అన్నారు. బీసీలకు రాజకీయంగా, సామాజికంగా తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం బీసీలను చిన్నచూపు చూస్తుందని ఆయన మండిపడ్డారు. కార్యక్రమంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్, నాయకులు శ్రీనివాస్‌యాదవ్, రామస్వామియాదవ్, ఒంగోరు శ్రీనివాస్‌యాదవ్, మహిపాల్‌యాదవ్, సాయన్నముదిరాజ్, రవిముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు. రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య కుమారుడు అరవింద్‌యాదవ్ మాట్లాడుతూ.. ఆర్థికంగా ఎదిగినప్పుడే బీసీ కులాలకు రాజ్యాధికారం సాధ్యమన్నారు. బీసీ కులాల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు బేరి రామచంద్రయాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం దూబేకాలనీలో బీసీ కులాలు, సంఘాల ఐక్యవేదిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అరవింద్‌యాదవ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీసీ ఓట్లతో అధికారంలోకి వచ్చి బీసీలనే అణగదొక్కుతున్నారని, ఓటు బ్యాంకుగానే చూస్తున్నారని ఆరోపించారు. బీసీలంతా ఏకమైనప్పుడే రాజ్యాధికారం సాధ్యమన్నారు.



కేపీహెచ్‌బీ రోడ్డు నంబర్-5లో శివ వాయుపుత్ర యూత్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన గణేశుడి లడ్డూను రూ.5లక్షలకు దక్కించుకున్న రవిచంద్ర, రెండో లడ్డూను రూ.2.60లక్షలకు కైవసం చేసుకున్న సాయి



అల్లాపూర్ పరిధిలోని వివేకానందనగర్ కమ్యూనిటీహాల్‌లో ఏర్పాటు చేసిన గణేషుడి లడ్డూను రూ.3,52,116లకు దక్కించుకున్న అన్నెం మల్యాద్రిని సన్మానించిన జీవీ ప్రసాద్, పి.శ్రీనివాస్‌యాదవ్, కే.యాదవరెడ్డి



కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలోని వెంకటేశ్వరనగర్ 35వ బ్లాక్ వద్ద కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు చింతకాయల హనుమంతరావు(అనిల్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి లడ్డూను రూ.1.81లక్షలకు దక్కించుకున్న సంఘం ప్రధాన కార్యదర్శి కల్లేపల్లి లక్ష్మణ్



ఫతేనగర్‌లో గణపతి లడ్డూను దక్కించుకున్న సద్దాం



కేపీహెచ్‌బీ వరసిద్ధి వినాయక ఆలయంలో ఏర్పాటు చేసిన గణపతి లడ్డూను రూ.3.16లక్షలకు దక్కించుకున్న గణేష్ ఉత్సవ కమిటీ మహిళా సభ్యులు



కేపీహెచ్‌బీ మూడోఫేజ్‌లో ఏర్పాటు చేసిన గణనాథుడి లడ్డూను రూ.2.55లక్షలకు కైవసం చేసుకున్న తిరుపతిచారి



కేపీహెచ్‌బీ నేతాజీ స్పోర్ట్స్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన లంబోదరుడి లడ్డూను రూ.2.62లక్షలకు దక్కించుకున్న కాటా హేమంత్ చౌదరి

సందడిగా గణపతి లడ్డూ వేలాలు

హైదర్‌నగర్, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆల్విన్‌కాలనీ ఫేజ్-2లో గణపతి మండపం వద్ద నిర్వహించిన వేలంలో నమిత్‌రెడ్డి రూ.76వేలకు లడ్డూను దక్కించుకున్నారు. ఆల్విన్‌కాలనీ అసోసియేషన్ ఏర్పాటు చేసిన లాస్ట్ బస్టాప్ వద్ద ఏర్పాటు చేసిన వినాయకుని మండపంలో గణనాథుడి లడ్డూను మారెడ్డి వెంకటేశ్వరరెడ్డి రూ.1,52,000లకు సొంతం చేసుకున్నారు. ఆల్విన్‌కాలనీలో ఏర్పాటు చేసిన గణనాథుడికి కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్, నాయకుడు రామకృష్ణగౌడ్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో రాకేష్, సమ్మారెడ్డి, వెంకట్‌నాయక్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జిల్లా గణేష్ నేత స్థానికులతో కలిసి గణపతికి పూజలు చేశారు.

లడ్డూను కైవసం చేసుకున్న ముస్లిం

ఫతేనగర్, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): ఫతేనగర్ ఆల్విన్ సొసైటీ శ్రీ సాయి శివశక్తి గణేష్ మండపంలో ఏర్పాటు చేసిన లడ్డూను ఓ ముస్లిం యువకుడు వేలంలో దక్కించుకున్నాడు. ఫతేనగర్ పైప్‌లైన్ రోడ్డులో ఫాస్ట్‌ఫుడ్ నిర్వహించే సద్దాం రూ.81000లకు లడ్డూను సొంతం చేసుకున్నాడు. గణేశుడిపై ఉన్న నమ్మకంతోనే లడ్డూ వేలంలో పాల్గొన్నట్లు సద్దాం వివరించాడు.



ఆల్విన్‌కాలనీ లాస్ట్ బస్టాప్ వినాయక మండపం వద్ద లడ్డూను రూ.1.52లక్షలకు దక్కించుకున్న మారెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి



గణేశుడికి పూజలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జిల్లా గణేష్‌నేత



మోతీనగర్ కమ్యూనిటీహాల్‌లో వినాయకుడి లడ్డూను దక్కించుకున్న రవీంద్రనాథ్ ఠాగూర్‌ను సన్మానిస్తున్న నిర్వాహకులు



ఆల్విన్‌కాలనీ ఫేజ్-2లో గణనాథుడి లడ్డూను రూ.76,100కు దక్కించుకున్న నమిత్‌రెడ్డి



ఫతేనగర్ ప్రభాకర్‌రెడ్డినగర్ భజరంగ్ యూత్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన గణపతి లడ్డూను రూ.లక్షకు దక్కించుకున్న బీజేపీ నాయకుడు బూరుగుపల్లి రామ్మోహన్

ముగిసిన మహా నిమజ్జనం

ఆదివారం భక్తులతో కిక్కిరిసిన ఐడీఎల్ చెరువు మార్గం

గంగమ్మ ఒడికి చేరిన 30 వేల విగ్రహాలు



బోయిన్ చెరువు వద్ద భక్తుల కోలాహలం



కూకట్‌పల్లి ఐడీఎల్ ట్యాంక్‌లో నిమజ్జనం కోసం వచ్చిన గణనాథులు



నిమజ్జనాలను పరిశీలిస్తున్న అధికారులు

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి ఐడీఎల్ ట్యాంక్‌లో వినాయక నిమజ్జనాల ప్రక్రియ ఈ నెల 6తో ముగుస్తుందనుకున్నా ఆదివారం కూడా గణనాథులు గంగమ్మ ఒడికి క్యూ కట్టారు. గత ఏడాది 29వేల విగ్రహాలు నిమజ్జనం కాగా.. ఈ సారి మాత్రం మూడడుగుల విగ్రహాలను మాత్రమే పరిగణలోకి తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. అన్నింటిని కలిపితే ఈ ఏడాది కూడా 30వేల వరకు నిమజ్జనం అయినట్లే అంటున్నారు. ఆదివారం రాత్రి 8 గంటల వరకు 17వేల విగ్రహాలు నిమజ్జనమైనట్లు చెప్పారు. 11రోజుల పాటు పూజలందుకున్న గణనాథులతో నిర్వాహకులు, భక్తులు ఐడీఎల్ ట్యాంక్‌కు చేరుకోవడంతో ఆ ప్రాంతం కిక్కిరిసిపోయింది. ప్రధాన ఘట్టం ఆదివారం సాయంత్రంతో ప్రశాంతంగా ముగియడంతో జీహెచ్ఎంసీ, లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్, అగ్నిమాపకశాఖ, ఎలక్ట్రికల్, ఆర్ అండ్ బీ, వైద్య ఆరోగ్యశాఖ, జలమండలి అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఇంకా 500 విగ్రహాలకు పైగా నిమజ్జనం కావాల్సి ఉంది. ఇంకా రెండు రోజుల పాటు నిమజ్జనాల ప్రక్రియ కొనసాగే అవకాశం ఉంది.

బోయిన్ చెరువులో..

ఓల్డుబోయినపల్లి, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): పదకొండు రోజుల పాటు భక్తుల పూజలందుకున్న గణనాథులు గంగమ్మ ఒడికి చేరుకున్నారు. ఓల్డుబోయినపల్లి హస్మత్‌పేట్ బోయిన్ చెరువుకు ఆదివారం కూడా విగ్రహాలు నిమజ్జనానికి వచ్చాయి. శనివారం రాత్రి భారీ సంఖ్యలో బతుకమ్మ కుంటలో నిమజ్జనమైన విగ్రహాల వ్యర్థాలను తొలగించే పనిలో సిబ్బంది నిమగ్నం కాగా, మరో వైపు ఆదివారం వచ్చిన వినాయకులను నిమజ్జనం చేశారు. మూడు అడుగుల పైన ఉన్న విగ్రహాలు 1,289, మూడు అడుగుల లోపు ఉన్నవి 7,582 విగ్రహాలు నిమజ్జనమైనట్లు అధికారులలు తెలిపారు. చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లను కూకట్‌పల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ గంగాధర్, ఎస్ఈ చిన్నారెడ్డి, ఈఈ గోవర్ధన్‌గౌడ్, డీఈ నిఖిల్ రెడ్డి, ఏఈ ఆశ తదితరులు పర్యవేక్షించారు.



బుజ్జి గణపయ్యను బతుకమ్మకుంటలో నిమజ్జనం చేస్తున్న సిబ్బంది



సీఎంఆర్ఎఫ్ ఎల్వోసీ అందజేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

సీఎంఆర్ఎఫ్ అందజేత

కూకట్‌పల్లి, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్‌కు చెందిన మద్దూరి మురళీకృష్ణ కుటుంబ సభ్యులకు రూ.2లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అందజేశారు. అర్హులందరూ సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు.



హామీలు అమలు చేయాలంటూ ఆందోళన చేస్తున్న ఉద్యమకారులు

ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

అల్లాపూర్, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ మోతీనగర్, జూబ్లీహిల్స్‌కు చెందిన పలువురు ఉద్యమకారులు ఆదివారం పోస్ట్ కార్డ్ నిరసన చేపట్టారు. మోతీనగర్ పోస్టాఫీసు ఎదుట బైఠాయించి కాంగ్రెస్ ఇచ్చిన హామీలైన 250 గజాల ఇల్లు, రూ.25 వేల పింఛను, ఉద్యమకారుల గుర్తింపునకు కమిటీ ఏర్పాటు వంటి డిమాండ్లతో రాహుల్ గాంధీకి పోస్టుకార్డులు పంపించారు.

ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం

కూకట్‌పల్లి, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): జీఎస్టీ శ్లాబుల్లో సవరణలు చేసి సామాన్యులపై భారం తగ్గించిన ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలుపుతున్నామని కూకట్‌పల్లి పార్ట్-1 బీజేపీ అధ్యక్షుడు బాలుయాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ కూకట్‌పల్లిలో ప్రధాని మోదీ చిత్రపటానికి బీజేపీ నాయకులు క్షీరాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సామాన్యులకు ఊరట కలిగించాలన్న సదుద్దేశంతో జీఎస్టీ సవరణలు చేశారన్నారు. బడుగు, బలహీనవర్గాల ప్రజల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ఎన్నో పథకాలు తీసుకువచ్చిందన్నారు.



ప్రధాని చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బాలుయాదవ్

డ్రైనేజీ కోసం బీటీ రోడ్డును తవ్వేసిన భవనం యజమాని

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ డివిజన్ వసంతనగర్‌లో బీటీ రోడ్డు తవ్వడంపై జీహెచ్ఎంసీ అధికారులు సీరియస్ అయినట్లు తెలిసింది. ప్లాట్ నంబర్ 213 నిర్మాణదారుడు రోడ్డు నంబర్-9లో అక్రమ నిర్మాణానికి భూగర్భ డ్రైనేజీ కోసం ఆదివారం బీటీ రోడ్డును తవ్వేశాడు. ఈ విషయాన్ని ఐడీపీఎల్ సొసైటీ అధ్యక్షుడు యర్రా నాగేశ్వరరావు, డైరెక్టర్ దండు అనిల్‌కుమార్ వర్మ జీహెచ్ఎంసీ దృష్టికి తీసుకెళ్లారు. రోడ్ల తవ్వకాలపై జీహెచ్ఎంసీ కమిషనర్ నుంచి నిషేధం ఉన్నా సదరు వ్యక్తి అనుమతి లేకుండా రోడ్డు తవ్వడంపై జీహెచ్ఎంసీ మూసాపేట్ సర్కిల్ అధికారులు సీరియస్‌గా పరిగణిస్తున్నారు. ఇంజనీరింగ్ సిబ్బంది అక్కడకు చేరుకొని పనులు నిలిపివేశారు. జీహెచ్ఎంసీ, జలమండలి అధికారుల నుంచి అనుమతి తీసుకోకుండా రూ.25వేల విలువ చేసే రోడ్డును ఎలా తవ్వారు? సదరు అక్రమ నిర్మాణాన్ని గతంలోనే రెండు సార్లు జీహెచ్ఎంసీ మూసాపేట్ సర్కిల్ టౌన్‌ప్లానింగ్ అధికారులు సీజ్ చేసినా అతనిలో మార్పు ఎందుకు రాలేదు. రోడ్డు తవ్విన వ్యక్తిపై జరిమానా విధిస్తారా? జీహెచ్ఎంసీ కమిషనర్ ఆదేశాల మేరకు కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్‌లో కేసు పెడతారా అన్నది తెలియాల్సి ఉంది.



వసంతనగర్‌లో బీటీ రోడ్డును తవ్వుతున్న కార్మికులు

ఇంజనీరింగ్ అధికారుల సమాచారం

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిళ్ల పరిధిలో ఇంజనీరింగ్ పనుల కోసం అధికారులను వార్డు కార్యాలయాలు లేదా సర్కిల్ కార్యాలయాల్లో కలిసి విన్నవించవచ్చు. కార్యాలయానికి వచ్చే వీలు కాని పక్షంలో ఫోన్‌లోనూ అధికారులను సంప్రదించి సమస్యలను చెప్పవచ్చు.

కూకట్‌పల్లి సర్కిల్

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్	గోవర్ధన్‌గౌడ్	9154299633
డీఈఈ	నిఖిల్‌రెడ్డి	9701365524
ఓల్డ్‌బోయిన్‌పల్లి ఏఈ	ఆశా	7331189482
బాలానగర్ ఏఈ	సునీల్‌కుమార్	7331170683
కూకట్‌పల్లి ఏఈ	సాయిప్రసన్న	7995007398
వివేకానందనగర్ ఏఈఈ	నిఖిల్	9948152336
డీఈఈ	రమేశ్	9909732030
హైదర్‌నగర్ ఏఈఈ	సీలం రాజీవ్	7995009083

మూసాపేట్ సర్కిల్..

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్	రమేశ్	9949994029
డీఈఈ	బానోత్ శంకర్	8897507965
కేపీహెచ్‌బీ ఏఈ	రంజిత్	7337367270
బాలాజీనగర్ ఏఈఈ	వర్షిణి	9381121636
అల్లాపూర్ ఏఈ	రంజిత్	7337367270
డీఈఈ	స్రవంతి	9701362691
ఫతేనగర్ ఏఈఈ	రాధాకృష్ణ	9703896873

నేడు ప్రజావాణి

చందానగర్, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజావాణి చక్కటి వేదిక అని చందానగర్ మున్సిపల్ సర్కిల్ ఉపకమిషనర్ శశిరేఖ అన్నారు. సోమవారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు సర్కిల్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం ఉంటుందని ఆమె తెలిపారు. సర్కిల్ పరిధిలోని మాదాపూర్, మియాపూర్, హఫీజ్‌పేట్, చందానగర్ డివిజన్లకు చెందిన ప్రజలు తమ సమస్యలపై ఫిర్యాదు చేస్తే పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.


సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్

బీసీలంతా ఏకమైనప్పుడే రాజ్యాధికారం

- కార్పొరేటర్ నాగేందర్‌యాదవ్

గచ్చిబౌలి, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): పార్టీలకు అతీతంగా బీసీలంతా ఏకమైనప్పుడే రాజ్యాధికారం సాధించుకోవచ్చని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ అన్నారు. బీసీలకు రాజకీయంగా, సామాజికంగా తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం బీసీలను చిన్నచూపు చూస్తుందని ఆయన మండిపడ్డారు. కార్యక్రమంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్, నాయకులు శ్రీనివాస్‌యాదవ్, రామస్వామియాదవ్, ఒంగోరు శ్రీనివాస్‌యాదవ్, మహిపాల్‌యాదవ్, సాయన్నముదిరాజ్, రవిముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు. రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య కుమారుడు అరవింద్‌యాదవ్ మాట్లాడుతూ.. ఆర్థికంగా ఎదిగినప్పుడే బీసీ కులాలకు రాజ్యాధికారం సాధ్యమన్నారు. బీసీ కులాల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు బేరి రామచంద్రయాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం దూబేకాలనీలో బీసీ కులాలు, సంఘాల ఐక్యవేదిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అరవింద్‌యాదవ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీసీ ఓట్లతో అధికారంలోకి వచ్చి బీసీలనే అణగదొక్కుతున్నారని, ఓటు బ్యాంకుగానే చూస్తున్నారని ఆరోపించారు. బీసీలంతా ఏకమైనప్పుడే రాజ్యాధికారం సాధ్యమన్నారు.


బాలుడికి వీల్‌చైర్ అందజేస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

దివ్యాంగుడికి వీల్‌చైర్ అందజేత

హైదర్‌నగర్, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండలోని పీజేఆర్‌నగర్ బ్లాక్ నంబర్ 79లో నివసించే యాదగిరి కుమారుడు రుద్రతేజ(15) చిన్నతనం నుంచి పోలియోతో బాధపడుతున్నాడు. నడవలేని స్థితిలో ఉన్న బాలుడికి హోప్ హంగర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ వీల్‌చైర్ అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్టు ప్రతినిధులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో నాయకులు సీహెచ్ భాస్కర్, వాలి నాగేశ్వరరావు, మజర్, రవీందర్, మహేష్, బషీర్, సుధాకర్, వెంకట్, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే గాంధీతో వినోద్‌కుమార్

యూత్ కాంగ్రెస్ డివిజన్ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా వినోద్‌కుమార్

హైదర్‌నగర్, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా వెంకటేశ్వర్‌నగర్ పోచమ్మ బస్తీకి చెందిన వినోద్‌కుమార్‌ను నియమించారు. దీంతో వినోద్‌కుమార్ ఆదివారం పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు విద్యాకల్పన, నాయకులు షాలిని, శ్రీను, అంబికా తదితరులు పాల్గొన్నారు.


వసంతనగర్‌లో బీటీ రోడ్డును తవ్వుతున్న కార్మికులు

డ్రైనేజీ కోసం బీటీ రోడ్డును తవ్వేసిన భవనం యజమాని

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ డివిజన్ వసంతనగర్‌లో బీటీ రోడ్డు తవ్వడంపై జీహెచ్‌ఎంసీ అధికారులు సీరియస్ అయినట్లు తెలిసింది. ప్లాట్ నంబర్ 213 నిర్మాణదారుడు రోడ్డు నంబర్-9లో అక్రమ నిర్మాణానికి భూగర్భ డ్రైనేజీ కోసం ఆదివారం బీటీ రోడ్డును తవ్వేశాడు. ఈ విషయాన్ని ఐడీపీఎల్ సొసైటీ అధ్యక్షుడు యర్రా నాగేశ్వరరావు, డైరెక్టర్ దండు అనిల్‌కుమార్ వర్మ జీహెచ్‌ఎంసీ దృష్టికి తీసుకెళ్లారు. రోడ్ల తవ్వకాలపై జీహెచ్‌ఎంసీ కమిషనర్ నుంచి నిషేధం ఉన్నా సదరు వ్యక్తి అనుమతి లేకుండా రోడ్డు తవ్వడంపై జీహెచ్‌ఎంసీ మూసాపేట్ సర్కిల్ అధికారులు సీరియస్‌గా పరిగణిస్తున్నారు. ఇంజనీరింగ్ సిబ్బంది అక్కడకు చేరుకొని పనులు నిలిపివేశారు. జీహెచ్‌ఎంసీ, జలమండలి అధికారుల నుంచి అనుమతి తీసుకోకుండా రూ.25వేల విలువ చేసే రోడ్డును ఎలా తవ్వారు? సదరు అక్రమ నిర్మాణాన్ని గతంలోనే రెండు సార్లు జీహెచ్‌ఎంసీ మూసాపేట్ సర్కిల్ టౌన్‌ప్లానింగ్ అధికారులు సీజ్ చేసినా అతనిలో మార్పు ఎందుకు రాలేదు. రోడ్డు తవ్విన వ్యక్తిపై జరిమానా విధిస్తారా? జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆదేశాల మేరకు కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్‌లో కేసు పెడతారా అన్నది తెలియాల్సి ఉంది.


ఆల్విన్‌కాలనీ ఫేజ్-2లో గణనాథుడి లడ్డూను రూ.76,100కు దక్కించుకున్న నమిత్‌రెడ్డి


ఆల్విన్‌కాలనీ లాస్ట్ బస్టాప్ వినాయక మండపం వద్ద లడ్డూను రూ.1.52లక్షలకు దక్కించుకున్న మారెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి


గణేశుడికి పూజలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జిల్లా గణేష్‌నేత


ఎంబజీ కాలనీలో భజరంగ్ సేన ఏర్పాటు చేసిన గణపతి లడ్డూను దక్కించుకున్న క్రైస్తవ మతస్థుడు ఫ్రాన్సిస్

ఉత్సాహంగా లడ్డూ వేలాలు

హైదర్‌నగర్, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆల్విన్‌కాలనీ ఫేజ్-2లో గణపతి మండపం వద్ద నిర్వహించిన వేలంలో నమిత్‌రెడ్డి రూ.76వేలకు లడ్డూను దక్కించుకున్నారు. ఆల్విన్‌కాలనీ అసోసియేషన్ ఏర్పాటు చేసిన లాస్ట్ బస్టాప్ వద్ద ఏర్పాటు చేసిన వినాయకుని మండపంలో గణనాథుడి లడ్డూను మారెడ్డి వెంకటేశ్వరరెడ్డి రూ.1,52,000లకు సొంతం చేసుకున్నారు. ఆల్విన్‌కాలనీలో ఏర్పాటు చేసిన గణనాథుడికి కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్, నాయకుడు రామకృష్ణగౌడ్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో రాకేష్, సమ్మారెడ్డి, వెంకట్‌నాయక్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జిల్లా గణేష్‌నేత స్థానికులతో కలిసి గణపతికి పూజలు చేశారు.

విద్యానగర్ కాలనీలో..

చందానగర్, సెప్టెంబర్ 7 (ఆంధ్రజ్యోతి): చందానగర్ డివిజన్ విద్యానగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని లడ్డూను కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు బెల్లన్నగారి శ్రీనివాస్‌రెడ్డి రూ.1లక్ష 65 వేల 116కు కైవసం చేసుకున్నాడు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకుడు శ్రీకాంత్‌రెడ్డి, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు ఉన్నారు.

విద్యానగర్‌లో లడ్డూను కైవసం చేసుకున్న బెల్లన్నగారి శ్రీనివాస్‌రెడ్డి




రాజీవ్ ఆరంభ టౌన్‌షిప్‌లో లడ్డూను కైవసం చేసుకున్న ముస్లింలు

చంద్రగ్రహణంతో ఆలయాలు మూసివేత

చందానగర్, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): చంద్రగ్రహణం సందర్భంగా చందానగర్ డివిజన్ పరిధిలోని ఆలయాలను ఆదివారం మధ్యాహ్నం నుంచి మూసివేశారు. చందానగర్ వెంకటేశ్వరస్వామి ఆలయాల సముదాయంలోని అభయాంజనేయస్వామి, భవానీశంకరాలయం, వేముకుంట వేణుగోపాలస్వామి, వేమనరెడ్డికాలనీ రామాలయం, హుడాకాలనీ అభయాంజనేయస్వామి,శివాలయం, పీజేఆర్ ఎన్‌క్లేవ్ అయ్యప్పస్వామి ఆలయం, మియాపూర్ డివిజన్ పరిధిలోని ధర్మపురి క్షేత్రం సముదాయంలోని పలు ఆలయాలు, మాదీనగూడ వెంకటేశ్వరస్వామి ఆలయంతో పాటు నియోజకవర్గంలోని పలు ఆలయాలను మూసివేశారు. సోమవారం ఉదయం ఆలయాలను తెరిచి సంప్రోక్షణ నిర్వహించిన అనంతరం భక్తులను దర్శనానికి అనుమతిస్తారు.

బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లో..

భెల్‌కాలనీ, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): చంద్రగ్రహణం సందర్భంగా బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లోని వెంకటేశ్వర-యోగేశ్వర స్వామి దేవస్థానంలో అన్ని ఉపాలయాలు, ఎంఐజీకాలనీలోని రామాలయం, ఎల్ఐజీకాలనీలోని పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయం, చందానగర్‌లోని వెంకటేశ్వరస్వామి దేవాలయాలను మూసివేశారు. సోమవారం ఉదయం అన్ని ఆలయాల్లో శుద్ధి నిర్వహించిన అనంతరం భక్తులను దర్శనానికి అనుమతిస్తారు.


మూసి ఉన్న పీజేఆర్ ఎన్‌క్లేవ్ అయ్యప్పస్వామి ఆలయం


మూసివేసిన ఎంఐజీకాలనీ రామాలయం


మూసి ఉన్న చందానగర్ వెంకటేశ్వర స్వామి ఆలయాల సముదాయం


శేరిలింగంపల్లి తారానగర్‌లో తుల్జా భవాని ఆలయంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వేలంలో పాల్గొన్న మంగలి నరేష్ రూ.1.91లక్షలకు లడ్డూను కైవశం చేసుకున్నారు.

- హైదరాబాద్ సిటీ, (ఆంధ్రజ్యోతి)


ముగిసిన మహా నిమజ్జనం

ఆదివారం భక్తులతో కిక్కిరిసిన ఐడీఎల్ ట్యాంక్ మార్గం

గంగమ్మ ఒడికి చేరిన 30 వేల విగ్రహాలు


నిమజ్జనాలను పరిశీలిస్తున్న అధికారులు


బోయిన్ చెరువు వద్ద భక్తుల కోలాహలం


కూకట్‌పల్లి ఐడీఎల్ ట్యాంక్‌లో నిమజ్జనం కోసం వచ్చిన గణనాథులు

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి ఐడీఎల్ ట్యాంక్‌లో వినాయక నిమజ్జనాల ప్రక్రియ ఈ నెల 6తో ముగుస్తుందనుకున్నా ఆదివారం కూడా గణనాథులు గంగమ్మ ఒడికి క్యూ కట్టారు. గత ఏడాది 29వేల విగ్రహాలు నిమజ్జనం కాగా.. ఈ సారి మాత్రం మూడడుగుల విగ్రహాలను మాత్రమే పరిగణలోకి తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. అన్నింటిని కలిపితే ఈ ఏడాది కూడా 30వేల వరకు నిమజ్జనం అయినట్లే అంటున్నారు. ఆదివారం రాత్రి 8 గంటల వరకు 17వేల విగ్రహాలు నిమజ్జనమైనట్లు చెప్పారు. 11రోజుల పాటు పూజలందుకున్న గణనాథులతో నిర్వాహకులు, భక్తులు ఐడీఎల్ ట్యాంక్‌కు చేరుకోవడంతో ఆ ప్రాంతం కిక్కిరిసిపోయింది. ప్రధాన ఘట్టం ఆదివారం సాయంత్రంతో ప్రశాంతంగా ముగియడంతో జీహెచ్‌ఎంసీ, లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్, అగ్నిమాపక శాఖ, ఎలక్ట్రికల్, ఆర్ అండ్ బీ, వైద్య ఆరోగ్యశాఖ, జలమండలి అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఇంకా 500 విగ్రహాలకు పైగా నిమజ్జనం కావాల్సి ఉంది. ఇంకా రెండు రోజుల పాటు నిమజ్జనాల ప్రక్రియ కొనసాగే అవకాశం ఉంది.

బోయిన్ చెరువులో..

ఓల్డుబోయినపల్లి, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): పదకొండు రోజుల పాటు భక్తుల పూజలందుకున్న గణనాథులు గంగమ్మ ఒడికి చేరుకున్నారు. ఓల్డుబోయినపల్లి హస్మత్‌పేట్ బోయిన్ చెరువుకు ఆదివారం కూడా విగ్రహాలు నిమజ్జనానికి వచ్చాయి. శనివారం రాత్రి భారీ సంఖ్యలో బతుకమ్మకుంటలో నిమజ్జనమైన విగ్రహాల వ్యర్థాలను తొలగించే పనిలో సిబ్బంది నిమగ్నం కాగా, మరో వైపు ఆదివారం వచ్చిన వినాయకులను నిమజ్జనం చేశారు. మూడు అడుగుల పైన ఉన్న విగ్రహాలు 1,289, మూడు అడుగుల లోపు ఉన్నవి 7,582 విగ్రహాలు నిమజ్జనమైనట్లు అధికారులలు తెలిపారు. చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లను కూకట్‌పల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ గంగాధర్, ఎస్ఈ చిన్నారెడ్డి, ఈఈ గోవర్ధన్‌గౌడ్, డీఈ నిఖిల్ రెడ్డి, ఏఈ ఆశ తదితరులు పర్యవేక్షించారు.


బుజ్జి గణపయ్యను బతుకమ్మకుంటలో నిమజ్జనం చేస్తున్న సిబ్బంది


హామీలు అమలు చేయాలంటూ ఆందోళన చేస్తున్న ఉద్యమకారులు

ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

అల్లాపూర్, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ మోతీనగర్, జూబ్లీహిల్స్‌కు చెందిన పలువురు ఉద్యమకారులు ఆదివారం పోస్ట్ కార్డ్ నిరసన చేపట్టారు. మోతీనగర్ పోస్టాఫీసు ఎదుట బైఠాయించి కాంగ్రెస్ ఇచ్చిన హామీలైన 250 గజాల ఇల్లు, రూ.25 వేల పింఛను, ఉద్యమకారుల గుర్తింపునకు కమిటీ ఏర్పాటు వంటి డిమాండ్లతో ఢిల్లీలోని రాహుల్ గాంధీ నివాసానికి పోస్టుకార్డులు పంపించారు.


పనులకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ నర్సింహయాదవ్

వరద నీటి కాలువ పనులకు శంకుస్థాపన

ఓల్డుబోయినపల్లి, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): ఓల్డుబోయినపల్లి డివిజన్ ప్రజల కష్టాలు తీర్చేందుకు ఎన్ని నిధులైనా ఖర్చు చేస్తానని కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ అన్నారు. డివిజన్ పరిధిలోని సిండికేట్ బ్యాంక్ కాలనీలో సాయిపద్మజా ఎవెన్యూ వద్ద రూ.28 లక్షలతో వర్షపు నీటి కాలువ నిర్మాణం పనులకు కార్పొరేటర్ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో డీఈ నిఖిల్‌రెడ్డి, అపార్టుమెంట్ వాసులు సుధీర్, సోమేష్, మధుగౌడ్, శంకర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, బద్దం బల్వంత్‌రెడ్డి, వినయ్‌రెడ్డి, శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.


ప్రధాని చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బాలుయాదవ్

ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం

కూకట్‌పల్లి, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): జీఎస్టీ శ్లాబుల్లో సవరణలు చేసి సామాన్యులపై భారం తగ్గించిన ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలుపుతున్నామని కూకట్‌పల్లి పార్ట్-1 బీజేపీ అధ్యక్షుడు బాలుయాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ కూకట్‌పల్లిలో ప్రధాని మోదీ చిత్రపటానికి బీజేపీ నాయకులు క్షీరాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సామాన్యులకు ఊరట కలిగించాలన్న సదుద్దేశంతో జీఎస్టీ సవరణలు చేశారన్నారు. బడుగు, బలహీనవర్గాల ప్రజల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ఎన్నో పథకాలు తీసుకువచ్చిందన్నారు.


సీఎంఆర్ఎఫ్ అందజేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

కూకట్‌పల్లి, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్‌కు చెందిన మద్దూరి మురళీకృష్ణ కుటుంబ సభ్యులకు రూ.2లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అందజేశారు. అర్హులందరూ సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు.


గుంతలయంగా మారిన అగ్నిమాపక కేంద్రానికి వెళ్లే రహదారి

అధ్వానంగా రహదారులు

హైటెక్ సిటీ, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): సాఫ్ట్‌వేర్ కార్యాలయాలకు అడ్డాగా ఉన్న మాదాపూర్‌లోని పలు ప్రాంతాల్లో రోడ్లు అధ్వానంగా మారాయి. ముఖ్యంగా మాదాపూర్‌లోని అగ్నిమాపక కేంద్రానికి వెళ్లే రహదారి గుంతలమయంగా మారింది. కార్యాలయం ముంగిటే పెద్దపెద్ద గోతులు ఏర్పడ్డాయి. చిన్న వర్షం కురిసినా రోడ్డుపై నీరు నిలవడంతో పాటు ఎదురుగా ఉన్న ఐటీ కార్యాలయంలోకి వర్షపు నీరు వెళ్తుంది. గుంతలమయమైన రహదారిపై ప్రయాణించడంతో వెన్ను నొప్పి వస్తుందని వాహనదారులు, ప్రయాణికులు చెబుతున్నారు. అదే విధంగా వాహనాలు త్వరగా పాడవుతున్నాయని వాహన యజమానులు వాపోతున్నారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సర్వీస్ వాహనాలు నిత్యం ఈ రహదారిపై ఇష్టారీతిగా వెళ్లడం కూడా ఒక కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. గుంతలయమైన రోడ్లలో ప్రయాణించలేకపోతున్నామని ఐటీ ఉద్యోగులు గగ్గోలు పెడుతున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి గుంతలమయమైన రహదారులకు మరమ్మతులు చేపట్టి వాహనదారుల ఇబ్బందులను తొలగించాలని కోరుతున్నారు.

నేడు ప్రజావాణి

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 7 (ఆంధ్రజ్యోతి) : గాజులరామారం సర్కిల్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు డిప్యూటీ కమిషనర్ (డీసీ) మల్లారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డీసీ సూచించారు.



సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మణ్

కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

● సీపీఎం కుత్బుల్లాపూర్ కార్యదర్శి లక్ష్మణ్

షాపూర్‌నగర్, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కుత్బుల్లాపూర్ మండల సీపీఎం కార్యదర్శి కీలుకానీ లక్ష్మణ్ అన్నారు. ఆదివారం షాపూర్‌నగర్‌లోని పార్టీకార్యాలయంలో సీఐటీయూ మండల కమిటీ ఆధ్వర్యంలో పారిశ్రామిక ప్రాంతంలోని లోడింగ్ అన్‌లోడింగ్, హమాలీ కార్మికుల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ, తెలంగాణలో 60లక్షల మంది అసంఘటిత రంగ కార్మికులు ఉన్నారని, ఎన్నికల్లో వీరికి ఇచ్చిన వాగ్ధానాలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఎలాంటి చట్టాలు, హక్కులు లేకుండా కార్మికులు పని చేస్తున్నారని, తలదాచుకొనేందుకు గూడు లేక, వేల రూపాయలు కిరాయిలు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కుత్బుల్లాపూర్ ప్రాంతంలో ఎవరికీ కేటాయించకుండా ఉన్న డబుల్ బెడ్రూమ్ ఇళ్లను తక్షణమే ఇళ్లు లేని నిరుపేదలకు కేటాయించాలని లక్ష్మణ్ డిమాండ్ చేశారు. లేకుంటే వాటిని పేదలతో కలిసి తాము ఆక్రమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కె. శ్రీనివాస్, డి.కరుణాకర్, పి.అంజయ్య, నర్సింహులు, దుర్గా నాయిక్, సాధులు, తిమ్మప్ప, శ్రీశైలం, యాదవరడ్డి, కనకయ్య, వీరేష్, బాషలు పాల్గొన్నారు.



థీమ్‌పార్కులో పార్కింగ్ చేసిన కార్లు

కార్ల పార్కింగ్‌కు అడ్డాగా థీమ్‌పార్కు

● వాటి యజమానులపై చర్యకు స్థానికుల డిమాండ్

● చిన్నారులకు అందుబాటులోకి తీసుకురావాలని వినతి

షాపూర్‌నగర్, సెప్టెంబర్ 7(ఆంధ్రజ్యోతి): ప్రజలకు, పిల్లలకు అందుబాటులో ఉండాల్సిన థీమ్‌పార్కు నేడు కార్ల పార్కింగ్ స్థలంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సూరారం డివిజన్ టీఎస్ఐఐసీ కాలనీలో బీఆర్ఎస్ ప్రభుత్వం థీమ్ పార్కును ఏర్పాటు చేయగా, 2022 జనవరి 25న అప్పటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. పిల్లలు వివిధ రకాల క్రీడలు ఆడుకొనేందుకు వీలుగా కోట్ల రూపాయలు వెచ్చించి ఈ పార్కును అభివృద్ధి చేశారు. 'అంగట్లో అన్నీ ఉన్నా. అల్లుడినోట్లో శని' ఉందన్న చందంగా పార్కు నిర్వహణ మారింది. లక్ష్యాలను చేరుకొనేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన పార్కులో చిన్నారులు కనిపించకపోగా, లోపల కార్లు పార్కింగ్ కనిపిస్తున్నాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిత్యం సెక్యూరిటీ ఉండే పార్కులో కార్లు పార్కింగ్ ఎలా సాధ్యమవుతోందని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి థీమ్‌పార్కులో కార్లను అక్రమంగా పార్కింగ్ చేస్తున్నవారిపై చర్యలు తీసుకొని, చిన్నారులకు పార్కు ఉపయోగపడేలా చూడాలని పలువురు కోరుతున్నారు.

రోడ్లకు మరమ్మతులు

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 7 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని బాపూనగర్, బాల్‌రెడ్డినగర్, సంజీవయ్యనగర్‌ల్లో అంతర్గత రహదారులు శిథిలమై రాకపోకలు సాగించేందుకు వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. దీంతో ఆగస్టు 25వ తేదీన ఆంధ్రజ్యోతిలో 'రోడ్డుపై గుంతలతో ఒళ్లు హూనం' అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. శిథిలమైన ప్రాంతాల్లో బీటీ వేయించి ప్యాచ్ వర్క్‌లను చేయించారు. సమస్యను పరిష్కరించేందుకు సహకరించిన ఆంధ్రజ్యోతికి పలువురు స్థానికులు, వాహనదారులు కృతజ్ఞతలు తెలిపారు.



బాపూనగర్ రోడ్డుపై బీటీ వేసిన దృశ్యం

నవజాత శిశువు మృతదేహం లభ్యం

పేట్‌బషీరాబాద్, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): సుభాష్‌నగర్‌లోని ఫాక్స్‌సాగర్ చెరువు కట్టపై ఆదివారం ఓ నవజాత శిశువు మృతదేహం లభ్యమైంది. మగశిశువు మృతదేహం ఎరుపు టవల్‌లో చుట్టి ఉండగా, గమనించిన ఓ మహిళ డయల్ 100కు సమాచారం అందించింది. దీంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించగా అప్పటికే ఆ శిశువు చనిపోయి ఉన్నాడు సీసీ కెమెరాలను పరిశీలించగా, ఓ మహిళ ఆదివారం తెల్లవారుజామున ఆ మృతదేహాన్ని అక్కడ పడేసి వెళ్లినట్టు కనిపించింది. కాగా, మూడు రోజుల క్రితం శిశువు పుట్టి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు.



శ్రీశైలంగౌడ్‌ను కలిసిన వివిధ ప్రాంతాల నాయకులు

సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి: కూన

షాపూర్‌నగర్, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు కాలనీలు, బస్తీలకు చెందిన నాయకులు ఆదివారం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్‌ను కలిసి తమ ప్రాంతాల్లోని సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రాలు అందజేశారు. గాజులరామారం చిత్తారమ్మ ఆలయం వద్ద మాజీ ఎమ్మెల్యే పలువురు నాయకులను కలిసి వారి సమస్యలు తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నియోజక వర్గం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు. కాలనీలు, బస్తీల్లో నెలకొన్న సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే వాటి పరిష్కారానికి సహకరిస్తానన్నారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి స్థానిక సమస్యల పరిష్కారంపై దృష్టి కేంద్రీకరిస్తానని తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, నాయకులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రెచ్చిపోతున్న వీధి కుక్కలు!

● కట్టమైసమ్మ బస్తీలో వారం రోజుల్లో 8 మందిపై దాడి

● రోడ్లపైకి వచ్చేందుకు జంకుతున్న జనం

● ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు

గాజులరామారం, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : గాజులరామారం డివిజన్‌లో వీధి కుక్కలు రెచ్చిపోతున్నాయి. గత వారం రోజులుగా ప్రజలపై దాడులు చేస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడం విమర్శలకు దారి తీస్తోంది. డివిజన్‌లోని కట్టమైసమ్మ బస్తీలో వారం రోజుల వ్యవధిలో ఎనిమిది మందిని కరిచాయి. దాడికి గురైన వారిలో ఇద్దరు చిన్నారులు, ఆరుగురు పెద్దలు ఉన్నారు.

గుంపులుగా సంచారం..

కాలనీల్లోని వీధుల్లో ఎక్కడ చూసినా కుక్కల గుంపులే దర్శనమిస్తూ రోడ్లపై రాకపోకలు సాగించే పాదచారులు, ద్విచక్ర వాహనాల వెంట పడి దాడి చేసేందుకు యత్నిస్తున్నాయి. చిన్నారులు ఆడు కోవడానికి బయటకు వచ్చిన సమయంలో వీధి కుక్కలు వారిపై దాడి చేస్తున్నాయి. కుక్కలకు జడిసి మహిళలు, వృద్ధులు, చిన్నారులు రోడ్లపైకి వచ్చేందుకు భయపడుతున్నారు.

- రాత్రి సమయంలో కుక్కలు ద్విచక్ర వాహనాల వెంటపడి వాహనదారులను కరిచేందుకు యత్నిస్తుండటంతో కొందరు అదుపు తప్పి పడిపోతున్నారు.
- దేవేందర్‌నగర్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నుంచి కట్ట మైసమ్మ బస్తీ చివరి వరకు కుక్కల బెడద ఉందని, ఇప్పటికే శివ, మంజుల, ఆశా కుక్కకాటుకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని స్థానికులు చెప్తున్నారు. ఒక చిన్నారి వీపుపై, పొట్టపై పది కుక్క కాట్లు పడ్డాయంటే కుక్కల దాడి తీవ్రత ఏ స్థాయిలో ఉందో అర్థం అవుతుంది.ఇప్పటికైనా అధికారులు స్పందించి బస్తీలో తిరుగుతున్న కుక్కులను పట్టుకు వెళ్లాలని స్థానికులు కోరుతున్నారు.



కుక్క కాటుకు గురైన బాలుడు

వీపుపై కుక్క కాటు

ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేదు!

వీధి కుక్కల బారి నుంచి తమను కాపాడాలని అధికారులకు ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా పట్టిచుకోవడం లేదని ఆయా కాలనీల ప్రజలు ఆరోపిస్తున్నారు. అప్పుడప్పుడు జీహెచ్‌ఎంసీకి చెందిన కుక్కలను పట్టుకొనే సిబ్బంది కాలనీల్లోకి వస్తున్నారని, అయితే, వాటిని పట్టుకొని తీసుకెళ్తున్న వారు.. రెండు రోజులకే తిరిగి తీసుకొచ్చి కాలనీల్లో విడిచిపెడుతుండటంతో కుక్కల బెడద తమకు తప్పడం లేదని కాలనీల ప్రజలు వాపోతున్నారు.



ఇళ్ల ముందు గుంపుగా తిరుగుతున్న వీధి కుక్కులు

వెంటపడి కరుస్తున్నాయి



కట్టమైసమ్మ బస్తీలో ఏ గల్లీ చూసినా కుక్కలు గుంపులు కనిపిస్తున్నాయి. దీంతో రోడ్డుపై వెళ్లాలంటేనే భయమేస్తోంది. ఇప్పటకే 8 మందిని వీధికుక్కలు కరిసాయి. చిన్న పిల్లల వెంబడిపడి తరుము కుంటూ కరుస్తున్నాయి.

- నీలమ్మ, మహిళా సంఘం అధ్యక్షురాలు, కట్టమైసమ్మ బస్తీ

గణేశ్ లడ్డూ వేలం పాటలు



చింతల్ బాపూనగర్‌లో ఏకద్రిష్ట ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి నిర్వహించిన వేలంలో రూ. 8 లక్షల 55 వేలకు గణేశ్ లడ్డూను సొంతం చేసుకున్న టి. నాగరాజు గౌడ్



కుత్బుల్లాపూర్ సర్కిల్ వాజ్‌పేయినగర్‌లో వినాయక యువజన సంఘం మండపంలోని వినాయకుడి లడ్డూను వేలంలో రూ.1,00,116 లక్షలకు దక్కించుకున్న బీఆర్ఎస్ నాయకులు వలబోజు పాండురంగాచారి, శిరీష దంపతులు.



బాచుపల్లిలోని హరితవనం కాలనీలో గణేష్ లడ్డూను వేలంలో రూ. 3 లక్షల 60 వేలకు కైవసం చేసుకున్న మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు దంపతులు



సుభాష్‌నగర్ డివిజన్ ఎస్ఆర్ నాయక్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ గణేశుడి మండపంలో శనివారం రాత్రి లడ్డూ వేలం నిర్వహించారు. వడ్లమాని శిరీష, సురేష్ దంపతులు రూ. 6,03,000లకు లడ్డూను దక్కించుకున్నారు. కాలనీ అధ్యక్షుడు టీటీకే శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
- జీడిమెట్ల, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి)



కుత్బుల్లాపూర్ సర్కిల్ రుక్మిణి ఎస్టేట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వినాయకుడి లడ్డూను రూ.1,84,500లకు వేలంలో సీహెచ్ శివకుమార్ దక్కించుకున్నారు. అసోసియేషన్ అధ్యక్షుడు శేఖర్, కాలనీ వాసులు పాల్గొన్నారు.
-పేట్ బషీరాబాద్, సెప్టెంబర్ 7 (ఆంధ్రజ్యోతి)



ప్రగతినగర్ ఆదిత్య గార్డెన్‌లో వేలం పాటలో రూ. 2,76,516లకు గణేశుడి లడ్డూను దక్కించుకున్న కాట్రావులపల్లి కామేశ్వరరావు మంగాదేవి దంపతులు
- నిజాంపేట, సెప్టెంబర్ 7 (ఆంధ్రజ్యోతి) :



మొదటి రోజు నామినేషన్ వేసిన వారితో స్థానికులు

14న జగద్గిరిగుట్ట రాజీవ్‌గృహకల్ప వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు

జీడిమెట్ల,సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): జగద్గిరిగుట్ట రాజీవ్ గృహకల్ప సంక్షేమ సంఘం ఎన్నికలు ఈనెల 14వ తేదీన నిర్వహించనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. 7,8 తేదీల్లో నామినేషన్ల దాఖలు, 9వ తేదీన విత్‌డ్రాకు అవకాశం కల్పించగా, , 14న ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పారు. కాగా, ఈ ఎన్నికల్లో పోటీ చేసే వ్యక్తులకు రాజీవ్ గృహకల్పలో సొంత ఇల్లు ఉండాలని, ఇంటికి ఒక్కరికి మాత్రమే ఓటుహక్కు ఉంటుందని అన్నారు. అధ్యక్షుడిగా పోటీ చేసే అభ్యర్థి 29 వేలు, జనరల్ సెక్రెటరీగా పోటీచేసేవారు 20 వేలు డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుంది. బయట వ్యక్తులు ఈఎన్నికల్లో ప్రచారంచేయడానికి అనుమతి లేదన్నారు. పోటీలో ఉన్న అభ్యర్థులు 10,11,12 తేదీ ల్లో ప్రచారం చేసుకోవాలి. 14వ తేదీ 3 గంటల తర్వాత వచ్చిన వారి కి ఓటు వేయడానికి అనుమతించరు. అదే రోజు ఎన్నికల ఫలితాలు వెల్లడిస్తారు. ఇలా ఉండగా, నామినేషన్ల మొదటి రోజైన ఆదివారం అధ్యక్షుడి పదవికి తల్లోజు శ్రీనివాస్ ఆచారి, ప్రధాన కార్యదర్శి పదవికి



కుత్బుల్లాపూర్ మండల కార్యాలయానికి వెళ్లే దారిలో మూతలేని మ్యాన్‌హోల్

మూతలేని మ్యాన్‌హోల్.. పొంచి ఉన్న ముప్పు

గాజులరామారం,సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి):నెల రోజులుగా మ్యాన్ హోల్‌పై మూత లేకుండా ఉండటంతో ఆ మార్గంలో వెళ్లే వాహనదారులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. గాజులరామారంలోని కుత్బుల్లాపూర్ మం డల కార్యాలయానికి ఆనుకొని ఉన్న ప్రధానరోడ్డులో ఉన్న మ్యాన్‌హోల్‌పై మూత లేకుండా ఉండడం వల్ల వాహనదారులు రాత్రి సమయంలో అందులో పడి ప్రమాదాలకు గురవుతున్నారు. దీంతో స్థానికులు ఒక రేకును అందులో వేసి, ప్రమాదాలు జరగకుండా హెచ్చరికగా పెట్టారు. కానీ ఆ రేకు వాహనదారులకు కనబడక పోవడంతో ప్రమాదాలు జరుతున్నాయని స్థానికులు చెప్తున్నారు. మ్యాన్‌హోల్‌పై మూతను ఏర్పాటు చేయాలని దేవేందర్‌నగర్ వాసులు జలమండలి అధికారులు, గాజులరామారం సర్కిల్ అధికారులను కోరినా ఆ పని మాదికాందటూ మాటను దాట వేస్తున్నారంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆకుల సతీష్

గణేశ్ నవరాత్రులు విజయవంతంపై హర్షం

● మండపాల నిర్వాహకులు, అధికారులకు ఉత్సవ కమిటీ అసెంబ్లీ కన్వీనర్ సతీష్ కృతజ్ఞతలు

నిజాంపేట సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు విజయవంతం చేసినందుకు మండపాల నిర్వాహకులు, ప్రభుత్వ అధికారులకు భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కో-కన్వీనర్ ఆకుల సతీష్ కృతజ్ఞతలు తెలిపారు. సూరారంలో శనివారం రాత్రి జరిగిన సమావేశంలో మాట్లాడుతూ, ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో ముగిసేందుకు పోలీసులు 11 రోజుల పాటు నిద్రాహారాలు లేకుండా బందోబస్తు నిర్వహించారని అన్నారు. అలాగే ,మున్సిపల్, జీహెచ్‌ఎంసీ, ఇరిగేషన్, వాటర్‌వర్క్స్, అగ్నిమాపక, హైడ్రా అధికారులు, సిబ్బంది గణేశ్ విగ్రహాల నిమజ్జనం కోసం చెరువులు, కొలనుల వద్ద అన్ని ఏర్పాటు చేశారని కొనియాడారు. మండపాల నిర్వాహకులతో పాటు అన్ని ప్రభుత్వ విభాగాల అధికారులకు ఆకుల సతీష్ ధన్యవాదాలు తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న కమిటీ అధ్యక్షుడు గోవర్ధన్

మేడ్చల్ జిల్లా రిటైర్డ్ పోలీసు ఆఫీసర్స్ అసోసియేషన్ కమిటీ నియామకం

జీడిమెట్ల,సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం ఆదివారం షాపూర్‌నగర్‌లోని ఎంజే గార్డెన్స్‌లో అధ్యక్షుడు బ్యింగి గోవర్ధన్ అధ్యక్షతన నిర్వహించారు. గతేడాది సెప్టెంబర్ 29న ఏర్పడిన అసోసియేషన్‌క పూర్తి స్థాయి కమిటీని ఎనుకున్నారు. అధ్యక్షుడిగా బ్యింగి గోవర్ధన్, అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా ఎన్. కృష్ణారెడ్డి, గౌరవ అధ్యక్షులుగా ఎ.శ్రీనివాసరావు, బి.వీరన్న,సెక్రెటరీగా ఎం.సాంబయ్య, ఉపాధ్యక్షులుగా యు.లక్ష్మణ్, సి.చంద్రన్న, సి.రాజేశ్వర్, ఎన్.నర్సింహులు, బి.శ్రీధర్‌రావు, జాయింట్ సెక్రెటరీలుగా ఎండీ ఖాదర్, పి.సాంబశివరావు, రామచందర్, సీహెచ్.సుబ్బారావు, మాలకొండయ్య, ఆర్గనైజింగ్ సెక్రెటరీలుగా ఎం.రమేష్, బి.గంగారాం,బి.మల్లారెడ్డి, కార్యవర్గ సభ్యులుగా బి.జయసింహ, జె.శ్రీనివాసరావు, పి.రామారావు, లక్ష్మీనారాయణ, వాజిద్దీన్‌ఖాన్, సలహాదారులుగా పి.నర్సింహులు, రాజేశ్వరరావును ఎన్నుకున్నట్టు తెలిపారు.

ఎక్కడ చూసినా చెత్తే!

● ఎంఎన్‌రెడ్డినగర్‌లో పడకేసిన పారిశుధ్యం

పేట్ బషీరాబాద్, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : జీడిమెట్ల డివిజన్ పరిధిలోని ఎంఎన్‌రెడ్డినగర్ కాలనీలో పారిశుధ్య నిర్వహణ పడకేసింది. ఏ వీధిలో చూసినా చెత్తాచెదారం కనిపిస్తోంది. సంబంధిత శానిటేషన్ సూపర్‌వైజర్ శివరాంకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పారిశుధ్య సిబ్బంది లేరని నిర్లక్ష్యం సమాధానం ఇస్తున్నాడని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. అధికారులు స్పందించి ప్రజలు రోగాల బారిన పడకముందే చెత్తను తరలించాలని కాలనీవాసులు కోరుతున్నారు.



ఎంఎన్‌రెడ్డినగర్‌లో పేరుకుపోయిన చెత్తాచెదారం